

## మాజి సర్పంచ్ ఎనిబెరా కోటమ్మ మృతికి మాజి ఎమ్మెల్యే అన్నా నివాళులు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): మండలంలోని చింతగుంట్ల గ్రామ పంచాయతీ మాజి సర్పంచ్ ఎనిబెరా కోటమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు కోటమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై : 05 శనివారం సంపుటి : 29 సంచిక : 153


# వలసలు లేని ప్రకాశం జిల్లా సాధన మా లక్ష్యం

- కూటమి లో బీజేపీ ఉండటం వల్ల నే జల జీవన్ మిషన్
- గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసింది



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 4): జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు పూర్తయ్యే లా తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శా ఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సమృద్ధిగా నీరు వుండి, వ లసలు లేని ప్రకాశం జిల్లాను తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. రూ.1290 కోట్ల తో ఈ పథకం కింద చేపట్టే పనులకు శుక్రవారం మార్కాపురంలో ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఇదే కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఉప ముఖ్యమంత్రి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేమని చెప్పగా,తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని మోడీతో మాట్లాడి తిరిగి జలజీవన్ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉండటం మూలంగానే ఈ పథకం ఇప్పుడు ఇక్కడ అమలవుతుందని పేర్కొన్నారు. కూటమి మరో 15 సంవత్సరాల పాటు కొనసాగా ల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, గ్రామస్థాయిలో టిడిపి, బిజెపి, జనసేన నా యకులు, కార్యకర్తలు కలిసి పని చేయాల్సిందే అంటూ హితవు పలికారు. తనకు జనసేన, కూటమి కన్నా ప్రజల శ్రేయస్సు ముఖ్యమైన ఉద్ఘాటించారు.

దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడు తూ గుంటూరు, కర్నూలు, నెల్లూరు మూడు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలను సమకూర్చి దశాబ్దాల క్రితం ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రకాశం జిల్లాలో అన్నీ ప్రాంతాలు నాటి నుండి నేటి వరకు వెనుకబడిన ప్రాంతాలని, అలాగే దాహార్తికి ఎదురుచూస్తున్న ప్రాంతాలని అన్నారు.జిల్లాలోని దొనకొండ ప్రాంతంలో లక్షలాది ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని రాష్ట్ర విభజన సమయంలో చెప్పడం జరిగిదన్నారు. ఈ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ఈ జిల్లా లోని అన్నీ ప్రాంతాల్లో ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలమతుందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం జిల్లాతో పాటు ప్రక్కన నెల్లూరు జిల్లా లోని ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలకు కుడా సాగునీరు, త్రాగు నీరు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనతో వెలుగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, గత ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు.

నేడు ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా చేయుటకు 1290.00 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు శంఖుస్థాపనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు.రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా పనిచేస్తున్నదన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరంజనేయ స్వామి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఈ త్రాగునీటిసరఫరా ప్రాజెక్టుకు రూ. 650 కోట్లు కేటాయించిందని, 2019 లో మళ్లీ టీడీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగిందన్నారు.ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ. 165 కోట్లతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం చేశామన్నారు.

2లో

## డిప్యూటీ సిఎం పర్యటనను విజయవంతం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 4): మార్కాపురం ప్రాంతంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 1290కోట్లతో చేపట్టనున్న త్రాగునీటి పథకం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొనడానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం విచ్చేసిన సందర్భంగా మార్కాపురం - తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలి పాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పూలమొక్కను అందజేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సాదరంగా స్వాగతం పలికారు. త్రాగునీటి పథకం శంకుస్థాపన అనంతర ప్రసంగం పూర్తయిన తర్వాత ఉప ముఖ్యమంత్రి తిరిగి బయలుదేరారు. ఉపముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గరనుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసి, పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించడమైనదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ-బ్రీఫింగ్ సమావేశమును మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ వద్ద నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను విజయవంతంగా పూర్తిచేసినందుకు సభా వేదిక వద్ద విధులు నిర్వహించిన సిబ్బందిని, ట్రాఫిక్ నియంత్రణ లో ఉన్న అధికారులను, మహిళా పోలీసులు, హొంగార్డులు, కమ్యూనికేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తదితర విభాగాల అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒక పటిష్ఠమైన ప్రణాళికను రూపొందించుకొని, దానిని క్రమబద్ధంగా అమలు చేస్తే ఎంతటి

8లో

# వలసలు లేని ప్రకాశం జిల్లా సాధన మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతిలోకి సేవలందిస్తున్నామని, ఇచ్చిన మాటకు ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు ఫేజ్ 2 కింద తూర్పు ప్రకాశం ప్రాంతానికి కూడా త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు.ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి జలజీవన్ మిషన్ పథకం కింద రూ.60 వేలకోట్లను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని మరో రెండేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొడిగించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రధానమంత్రి తోను, కేంద్ర జల వనరుల శాఖ మంత్రి తోనూ మాట్లాడి ఆ మేరకు సఫలీకృతులైనట్లు చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు కేటాయించి అమలు చేసే ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో ఈ ప్రాజెక్టు కింద పనులు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి వచ్చి శంకుస్థాపన చేయటం సంతోషకరమన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడత ను కూడా ఈపథకం కింద చేపట్టేలా ఉపముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వెనుకబడినప్రకాశం జిల్లాపై, ప్రధానంగా పశ్చిమ ప్రాంతము పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుండడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పైన దృష్టి సారించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇప్పటికే పెన్షన్ల పెంపు, ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేయడమే దీనికి నిదర్శనమని అన్నారు.తాజాగా రూ.1290 కోట్లతో పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సరఫరాకు అవసరమైన పనులకుశంకుస్థాపన చేయటం కూడా ఈ ప్రాంతఅభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా నీటి ఎద్దడి కలిగిన జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని, ముఖ్యంగా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెంప్రాంతాలలో తీవ్రమైన త్రాగు నీటి కొరత ఉందని, ఈ త్రాగునీటి సమస్యలకు స్వల్పకాలిక పరిష్కారంగా గత రెండు దశాబ్దాలుగా త్రాగు నీటిని ట్యాంకర్ల ద్వారా దాదాపు 70 శాతం ఆవాసాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఈ తీవ్రత్రాగునీటి ఎద్దడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థిరమైన నీటి వనరులైన వెలిగొండ, రామతీర్థం, గుండ్లకమ్మ జలాశయాల నుండి శుద్ధిచేసిన త్రాగు నీటిని సరఫరా చేయడానికి నిర్దేశిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇందులో భాగంగా వెలిగొండ జలాశయం నీటిని పెద్ద మొత్తంలో శుద్ధిచేసి జిల్లాలోని 7 నియోజక వర్గాలలో 1386 ఆవాసములకు ఇంటింటికి కుళాయిల ద్వారా సరఫరా చేయడం కొరకు ప్రతిపాదించిందన్నారు.

మొదటి దశలో భాగంగా రూ 1290.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమ ప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. నల్లమల సాగర్ (పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్) జలాశయం నుండి కృష్ణా నది నీటిని రాపిడ్ సాండ్ ఫిల్టర్లచే శుద్ధి చేసి పైప్ లైన్ల ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిల ద్వారాత్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలలోని గిద్దలూరు,యర్రగొండపాలెం,మార్కాపురం, కనిగిరి, దర్శి, కొండేపి మరియు కందుకూరు శాసన సభ నియోజక వర్గాల ప్రజలకు సగటున ప్రతి వ్యక్తికి రోజుకి 55 లీటర్ల సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుంది పథకం నిర్మాణం పూర్తి చేసిన తరువాత 12 సంవత్సరాలు వరకు నిర్వహణ బాధ్యతలు నిర్మాణ ఏజెన్సీ నిర్వహించెదరని తెలిపారు.ఈ పద్ధకంలో భాగంగా ఇప్పటికే ఉన్న 77,663 కుళాయిలతో పాటు కొత్తగా 59,603 కుళాయిలను ఏర్పాటుచేసి దాదాపు 1,37,266 ఇళ్ల కు మంచి నీటి ని సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా 6.73 లక్షల మంది ప్రజలకు నీటి సమస్య తీరనున్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టు లో భాగంగా 140 యం ఎల్ డి రాపిడ్ సాండ్ ఫిల్టర్లను గొట్టిపడియ వద్ద నిర్మాణం చేస్తున్నారు. 31 మంచి నీటి సరఫరా క్రమబద్ధించే మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకలనిర్మాణం చేయబోతున్నారు. అదే విధంగా మరో 334 మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను గ్రామాల్లో నిర్మాణం చేయబోతున్నారు. దాదాపు 4866 కి. మీ పొడవు మంచి నీటి పైపు లైన్లు నిర్మాణం చేయనున్నారు. వచ్చే 24 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయనున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా జలజీవన్ మిషంలో భాగంగా ఇప్పటివరకు 1546 పనులను రూ. 1601 కోట్ల వ్యయంతో గుర్తించి, 1086 పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. మిగిలిన 460 పనులు వివిధ దశలలో ఉన్నాయి. వీటి ద్వారా మొత్తం 4,27,056 గృహాలకు ఇంటింటికి కుళాయి ద్వారా నీటిని పంపిణీ చేయనున్నారని ఇన్ చార్జి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, ఎస్ ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి ఎన్ విజయకుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్,ఎపి మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా విజయకుమార్,పంచాయతి రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశి భూషణ్, ఆ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి విద్యానికేతన్ లో అల్లూరి సీతారామరాజు జయంతి




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): స్థానిక వాసవి విద్యానికేతన్ స్కూల్ నందు ప్రిన్సిపల్ డైరెక్టర్ కె రంగయ్య ఏవో రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను డైరెక్టర్, ప్రిన్సిపల్ కె రంగయ్య విద్యార్థులకు తెలియజేశారు. విప్లవం పేరు చెబితే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అల్లూరి సీతారామరాజు అని ఏఓ కే.రంజిత్ కుమార్ కొనియాడారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సమస్యల పరిష్కారం కోసం డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): ఏపీ పిటీడీ(ఆర్టీసీ)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్కాపురం డిపో ఎదుట యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ భాషా హుస్సేన్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి జోనల్ సహాయ కార్యదర్శి ఎస్ వి ఎస్ శాస్త్రి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల అందరికీ గత ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలనీ, ఖాళీగా ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ ఏ సొంతంగా కొనుగోలు చేయాలని,వాటి నిర్వహణ కొరకు డిపోవాలని ప్రైవేట్ ఆపరేటర్లకు లీజ్ కు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, 12 వ పి ఆర్ సి కమిషన్ వెంటనే నియమించాలనీ ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు సంబంధించిన సర్కులర్ నెంబర్ 01.2019 యధావిధిగా అమలు జరిగేలా స్పష్టమైన ఆదేశాలు వెంటనే ఇవ్వాలని, ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జనార్దన రావు, జిల్లా ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు, డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నాని ఎడిసి నాగేశ్వరరావు, అల్తాఫ్, గ్యారేజీ కోశాధికారి ఆంజనేయులు,వలి, షేక్షా వలి, షహన్షా ల తో పాటుగా అత్యధిక మంది పాల్గొన్నారు.



## అర్హతకు తగ్గ ప్రమోషన్ ఛానెల్ కల్పించండి

పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం సమర్పించిన అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై4): జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ పనుల శంకుస్థాపన కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన లో భాగంగా విచ్చేసిన పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ ను అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ కలిసి అర్హతకు తగ్గ ప్రమోషన్ ఛానెల్ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు అర్హతకు తగ్గ జే టి ఓ, ఈ ఏ గ్రేడ్ 1 కేటగిరి లో ప్రమోషన్ ఛానెల్ కల్పించాలనీ రేషనలైజేషన్ లో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై పెరుగుతున్న పని భారాన్ని వివరిస్తూ జనాభా ప్రాతిపదికన కాకుండా ఇప్పటికే పంచాయతీ పరిధిలో తాము నిర్వహిస్తున్న పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, స్కూల్ ఎడ్యుకేషన్, హౌసింగ్ వంటి పలు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లకు వర్క్ లోడ్ బేసిస్ లో రేషనలైజేషన్ చేయాలని తమకు టెక్నికల్ పే స్కేల్ ఇతర సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం అందజేశారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవార్లకి ఆషాడం సారె అందజేత




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4):సమరసత సేవా ఫౌండేషన్ మండల మహిళా కన్వీనర్లు, సభ్యులు 40 మంది ఆధ్వర్యంలో పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ, కాలేజీ రోడ్డులో గల పోలేరమ్మ, కనకదుర్గమ్మల కు శుక్రవారం ఆషాడం సారె అందజేయడం జరిగింది. ఈ ఆషాడం సారే కార్యక్రమాన్ని ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు ఘన స్వాగతంతో మహిళలందరూ అమ్మవార్లకి భక్తిశ్రద్ధలతో సారే అందజేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి అర్చకులు మాట్లాడుతూ పంచాంగం ప్రకారం తెలుగు నెలల్లో ప్రతి నెలకు ఒక్కొక్క విశిష్టత ఉందని అందులో ఆషాడ మాసంలో అమ్మవారికి సారె, వివిధ రకాల పూజలు చేయటం వలన శుభ ఫలితాలు వస్తాయని, ఈ మాసానికి దైవ బలం ఎక్కువ అని, ఈ మాసంలో మంత్రోచ్ఛరణ చేయడం వలన కుటుంబం అభివృద్ధి చెందుతుందని, పలు రకాల దోషాలకి హెూమాల ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. మహిళా కన్వీనర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలో వాతావరణ మార్పుల కారణంగా ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఆరోగ్యం బాగుండాలని, వ్యవసాయ పనులకు అనుకూల సమయం కనుక పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని గ్రామ దేవతలకు ఆషాడం సాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ, వెంకటేశ్వర్లు,అల్లూరిరెడ్డి, ఆదినారాయణ, వెంకటరెడ్డి, చెన్నకేశవులు, శ్రీధర్ రెడ్డి,జిల్లా ధర్మ ప్రచారక్ అవిశినేని రమణయ్య, మహిళా కన్వీనర్లు రేణుక, మల్లీశ్వరి, భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాతవరణ ఆధారిత బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై4): వాతవరణ ఆధారిత బీమా పథకమును రైతులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఇవి రమణ తెలిపారు. శుక్రవారం బోయలపల్లి గ్రామంలోని సచివాలయంలో రైతులతో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వాటి విపత్తుల నుండి వచ్చే నష్టాలపై ఆర్థిక రక్షణ కల్పిం చడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి పంటకు ఒక ఎకరాకు రూ. 2100 ప్రీమియం రైతులు చెల్లించిన యెడల ఎదైనా ఆకాల విపత్తుల కారణంగా ప్రతి పంటకు వ్యవసాయ భీమా కంపెనీ వారు మొత్తంగా రూ. 42000 వరకు చెలిస్తారని వివరించారు. మండల వ్యవసాయ అధికారి నీరజ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా,ఐసీఐసీఐ కంపెనీ వారు అందించే పంటల భీమా గురించి వివరించారు. ఈ పథకం గురించి ఎటువంటి సందేహాలు ఉన్నా రైతులు రైతు సేవ కేంద్రాలను గానీ, సీఎస్సీ సెంటర్లను గానీ సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. బీమా చెల్లించేందుకు ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బలరామస్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అల్లూరి సీతారామరాజు త్యాగమే యువతకు మార్గదర్శకం


జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

అగ్నిన్యూస్,మార్కాపురం(జూలై4):అల్లూరి సీతారామరాజు త్యాగమే యువతకు మార్గదర్శకం ప్రజా చైతన్యానికి నిదర్శనం  అని అని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా మార్కాపురం డీఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుడు, మన్యం వీరుడు. ఆయన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టేందుకు పరిమిత వనరులతో సాగించిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి,కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి ఆయనే అని, ఆయన దేశభక్తి, జాతీయవాద స్ఫూర్తి భారతీయుల హృదయాల్లో జ్వాలలు రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు,దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలకుల అక్రమాలపై తిరుగుబాటుకు అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ జయంతి సందర్భంగా ఆ మహావీరుడిని మన మందరం ఒక్కసారైనా స్మరించుకుందాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు,  కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభకు భారీగా తరలిన ఉపాధి హామీ కూలీలు



అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై4): ఉమ్మడి ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ సమస్యకు, భూగర్భజలాల సమస్యలు పరిష్కారం అయ్యేలా జల్ జీవన్ మిషన్ తో ప్రకాశం జిల్లా నీటి కష్టాలకు ముగింపు పలికేందుకు మార్కాపురంలో 1,290 కోట్లతో త్రాగునీటి పథకానికి శంకుస్థాపనకుహాహాఉప ముఖ్యమంత్రి జనసేనపార్టీ అధినేతహాహాపవన్ కళ్యాణ్ వస్తున్న సందర్భంగా తర్లుపాడు నుండి ఫీల్డ్ అసిస్టెంట్ ఈర్ల.తిరుపతయ్య ఆధ్వర్యంలోహాడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు ఉపాధి హామీ కూలీలు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లోహాహాభారీగా తరలి వెళ్లారు.పనిదినం కోల్పోయినా పవన్ కళ్యాణ్ ని చూడాలనే ఆసక్తితో కూలీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఏపీవో రమణి, ఈసీ శివారెడ్డి, ఉపాధి హామీ కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏ ఓ దేవిరెడ్డి శ్రీనివాసులుకు ఘన వీడ్కోలు సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): మండలంలో వ్యవసాయ శాఖలో  మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు సాధారణ బదిలీలల్లో  భాగంగా పొదిలి మండలంనకు వెళ్లినందున దేవి రెడ్డి శ్రీనివాసులును జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎరువు విత్తనములు, పురుగుమందుల డీలర్లకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. విత్తనాలు, ఎరువులు పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువ ధరలకు అమ్మిన ఎడల వారిపై చర్యలు,కేసు ఫైల్ చేయబడును అని హెచ్చరించారు. విత్తనములు వ్యాపారం జరిపినప్పుడు రైతుకు తప్పనిసరిగా రైతు పేరు మీదుగా బిల్లు ఇవ్వాలని, మంచి క్వాలిటీ విత్తనాలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్, మార్కాపురం టెక్నికల్ వ్యవసాయ అధికారిని ప్రసన్న రంగ లక్ష్మి, తర్లపాడు మండల వ్యవసాయ అధికారిని జోష్ణ దేవిక, కంభం మండల వ్యవసాయ అధికారి మహమ్మద్,అర్ధవీడు మండల వ్యవసాయ అధికారి శివగంగ ప్రసాద్ (ఇంచార్జ్), అదేవిధంగా మార్కాపురం మండల ఎరువులు విత్తనములు పురుగుమందుల డీలర్లు, మార్కాపురం ఏ డి ఏ ఆఫీస్ స్టాఫ్, మార్కాపురం మండల రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం


యంఇఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై4):మండలంలోని అన్ని పాఠశాల్లో నూతనంగా చేరిన ఒకటో తరగతి విద్యార్థులకు పండుగ వాతావరణం లో చిన్నారుల తల్లిదండ్రులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో పండుగ వాతావరణంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు.యం పి పి యస్  గురిజే పల్లి (మెయిన్) పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యం ఈ ఓ ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు చక్కగా తయారు చేసి క్రమ శిక్షణతో పాఠశాలకు పంపించటం హర్షణీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు వనరులు ఉపయోగించు కోవాలనీ,తల్లికి వందనం అందరికీ చక్కగా ఉపయోగ పడుతుందనీ , కేవలం డబ్బులనే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వ – ప్రైవేటు పాఠశాలలలో ఏవి ఉపయుక్తంగా వుంటాయో చూడాలనీ , మేధో సంపత్తికి , మానసిక వికాసానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కృషి గమనించాలని అన్నారు. విద్యార్థులకు చక్కని తర్ఫీదు నిస్తూ విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల అభిమానం చూరగొన్న లలితా మేడమ్ ను ప్రత్యేకించి అభినందించారు.విద్యార్థులకు ప్రాథమిక  స్థాయిలో  ఏర్పడే భావనలే వారి జీవితం పై ప్రభావితం చూపుతాయనీ తల్లి తండ్రులు గమనించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వారి మనోధైర్యాన్ని నింపుతూ , పాఠశాల అంటే భయం, కష్టం  తో కాకుండా ఇష్టం గా వచ్చేటట్లు ప్రతీ ఉపాధ్యాయులు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలకలు , బలపాలు , నోట్ పుస్తకాలు పంచి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులుతో పాటు  ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య,ఎస్ ఎం సి చైర్మన్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు యస్ లలిత, గురవమ్మ , సునీత , గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల వస్తుందన్న ఆశపడ్డ ప్రజలకు నిరాశ తప్ప లేదు




అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై 4): మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో కాసిం స్వామి పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి మండల పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్వయంగా ఇటీవల కలిసి పీర్ల పండుగకు ఆహ్వానించారు వైయస్ షర్మిల పీర్ల పండుగకు హాజరవుతారని ఆశపడ్డ వారికి వ్యక్తిగత కారణాలతో ఆమె హాజరు కాకపోవడంతో నిరాశపడ్డారు.తుమ్మలచెరువు గ్రామంలో జరిగే పీర్ల పండుగ కు వందల వేల సంవత్సరాల చరిత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. గ్రామస్తులందరూ పీర్ల పండుగ సందర్భంగా ఖాసీం స్వామి పీర్లకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. పీర్ల పండుగ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ వలి, షేక్ హుస్సేన్ తెలిపారు. భవిష్యత్తులో షర్మిల తమ గ్రామానికి తప్పక వస్తుందని వారు అన్నారు.

## ఘనంగా ముగిసిన వారాహి నవరాత్రులు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): పట్టణంలో వెలసిన శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో వెలసిన శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయంలో వారాహి నవరాత్రులు వైభవంగా ముగిశాయి.చివరి రోజు అనగా 9 దవ రోజు అమ్మవారు శాకాంబరి వారాహిగా భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని ఆలయ అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ పూల మాలలతో, వివిధ రకాల కూరగాయలతో పండ్లతో విశేషంగా అలంకరించారు.తదుపరి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ప్రసాదాలను భక్తులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ సిబ్బంది కలవలపల్లి శ్రీనివాస విజయ కుమార్, వెన్నా శ్రీధర్ రెడ్డి, కొండా శ్రీనివాసులు పాల్గొన్నారు.



# వంగవీటి మోహనరంగాకు నివాళులు అర్పించిన బలిజ సంఘం నాయకులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై4):స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి కార్యక్రమాన్ని బలిజ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వంగవీటి మోహన రంగా పేద ప్రజలకు చేసిన సేవాకార్యక్రమాలను బలిజ సంఘం నాయకులు గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఆయన అడుగుజాడలు మనందరికీ ఆదర్శమని వంగవీటి మోహనరంగా పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై4):ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గిద్దలూరు వారి సిబ్బందితో కలిసి గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.జయరావు తెలిపారు.అక్రమంగా మద్యం కలిగి ఉండడం అమ్మడం రవాణా చేయడం చట్టరీత్యా నేరం కనుక అతనిపై ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడమైనదని అన్నారు.ఈ దాడుల్లో సిబ్బంది రహంతుల్లా శంకర్ నాయక్, హరిబాబు, హరిబాబు, ఆషదుల్ల పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఏ టి ఓ కు సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై4): బదిలీపై నూతనంగా నియమితులైన ఏవో అగ్రికల్చరల్ టెక్నికల్ ఆఫీసర్ జక్కం మెర్సీను వాసవీ జాగృతి మిత్రమండలి అద్యక్షులు లయన్ శివపురం హరి కృష్ణ ,వాసవి క్లబ్ సభ్యులు గర్రె పుల్లయ్య,గర్రె సత్యనారాయణ, బాదం వెంకటేశ్వర్లు,సూరే చెంచయ్య సన్మానం చెయ్యడం జరిగింది. ఏఈవో రమేష్, జూనియర్ అసిస్టెంట్ వైష్ణవి పాల్గొన్నారు .




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

RK అగ్ని న్యూస్ The Power Of Truth
05 శనివారం , జులై 2025


## డిప్యూటీ సిఎం పర్యటనను విజయవంతం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

**మొదటి పేజి తరువాయి**

క్లిష్టమైన కార్యక్రమమైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని, ప్రతి స్థాయిలో ఉన్న సిబ్బంది సమర్థవంతంగా పనిచేయడం వల్లే ఈ పర్యటనను సజావుగా, ప్రశాంతంగా పూర్తి చేయగలిగాం అని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసిందని, అందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు,దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటన దృశ్యాలు












## జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి..



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై4): పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు, బి ఎన్ విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూర్ ఎలక్షన్ బాబు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మీటింగ్ కు వస్తే వాతలు పడేలా కొట్టారు





అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 04): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీటింగ్ జరుగుతున్న సమయంలో బయట కార్యకర్తల హడావుడి హద్దుమీరడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పిన వైనమిది. విఐపి గేటు వద్ద అక్కడ ఉన్న యువకులపై పోలీసులు లాటీలతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో పలువురు కార్యకర్తలు తీవ్రంగా గాయాల పాలయ్యారు. డిప్యూటీ సీఎం మీటింగ్ కి జనసేన కార్యకర్తలతో పాటు టిడిపి కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ లాఠీ చార్జి లో తర్లుపాడు మండలం టీడీపీ ముఖ్య నాయకుని కుమారుడు తీవ్రంగా దెబ్బలు తిన్నాడు. మీటింగ్ కి వస్తే ఇలా కొడతారా అంటూ ఆ నాయకుడు ఎమ్మెల్యే వద్ద, మంత్రుల వద్ద వాపోయాడు. చికిత్స కోసం జిల్లా వైద్యశాలకు వెళ్లి,పోలీసుల పై ఫిర్యాదు చేశాడు. అయినా పోలీసులు కేసు నమోదు చేయడం లేదని, టీడీపీ నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)